# కన్య రాశి - మాస ఫలాలు

**జనవరి**:- మీరు ఆశించిన పదోన్నతి సీట్ మార్పిడి మొదలైన విషయములు మీకు దగ్గర వరకు వచ్చి దూరముగా జరిగి పోవచ్చును. సోదర, సోదరీ వర్గముల వారి నుండి కొన్ని ఆటంకములు ఎదురౌతాయి. మీరనుకున్న చిన్న పనులే పదేపదే త్రిప్పుటకు, శ్రమకు గురి చేస్తాయి. ఎక్కువ రోజులు ఇంటికి దూరముగా గడుప వలసిన పరిస్థితులు ఏర్పడతాయి. నూతన కోర్టు వ్యవహారములలో తల దూర్చ వలసి ఉంటుంది. ఆగ్రహమును అదుపులో వుంచుకొని, అనవసర కలహములకు దూరముగా ఉండండి. నిత్యమూ నాగ సింధూరమును,ధన సంపాదనకు క్రొంగొత్త పద్ధతులు అమలు పరచుట జరుగుతుంది. మీరు సంతానము యొక్క శుభకార్యములకు చేసే ప్రయత్నములు అనుకూలిస్తాయి. స్థిరాస్తుల వ్యవహారములలో సరైన నిర్ణయమున తీసికోవలసి ఉంటుంది. కార్మిక సంఘముల నాయకులతో సామూహిక కార్యకలాపములు, మీటింగ్‌లు, చర్చలతోటి, క్షణము తీరిక లేకుండా గడుపుతారు.

**ఫిబ్రవరి**:- వృత్తి ఉద్యోగములలో మీరు ఆశించిన మార్పులు, బదిలీలు జరుగుతాయి. అధిక సమయము ఇంటి పట్టున గడుపుట... ఆనందకరము కాగలదు. ఆర్థిక లావాదేవీలు, జరుగు సంస్థల నుండి మీకు రావలసిన బకాయి కొరకు ఒత్తిడి ఉండవచ్చును. ప్రయాణములను చేయునప్పుడు మెలకువతోటి ప్రవర్తించండి. గాయకులకు, కళాకారులకు, కవులకు వారి వారి రంగములలో మంచి అభివృద్ధి గలదు. కళ్ళెదుటే, మీ శత్రువు బలహీన పడుట మీ విజయములకు పునాది అవుతుంది. అనాలోచితంగా మీరు పెట్టిన పెట్టుబడులకు కొద్దిపాటి నష్టము కలుగవచ్చును. గృహ నిర్మాణము, భూమి, మొదలైన వాటిలో అభివృద్ధి కనిపిస్తుంది. స్త్రీ సహాయ, సహకారములు లభిస్తాయి. నిత్యమూ అష్టమూలికా తైలముతో దీపారాధనమును చేయుట చాలా మంచిది. సరస్వతీ తిలక ధారణము సదా శ్రేయస్కరము.

**మార్చి**:- విలువైన పత్రములు, డాక్యుమెంట్స్ మొదలగు వాటి విషయములో జాగ్రత్తను వహించండి! గ్రహణ జాగ్రత్తలను తప్పక పాటించండి. నిత్యమూ అష్టమూలికా తైలముతో దీపారాధనమును చేయుట శ్రేయస్కరమౌతుంది. పిల్లల విద్యా విషయములలో మిత్రుల సహకారము ఉపయోగిస్తుంది. నాగ సింధూరమును ధరించండి. మీతో పనిబడి వచ్చి అధికారమును ప్రదర్శించు వ్యక్తుల విషయములో మౌనమును వహించండి. మొహమాటమునకు పోయి ఉపయోగము ఏమీ లేని వస్తువులను అధిక ధరలకు కొనవలసిన పరిస్థితులు ఎదురౌతాయి. మీరు చేసే ప్రయాణములు అత్యధిక లాభమును కలుగజేస్తాయి. బంధు, మిత్రులకు ఈ మాసము దూరముగా ఉండి, అనవసర కలహములను రాకుండా చూచుకోండి. ఎవరో చేసిన పనికి మీరు నిందలను పడవలసి రావచ్చును.

**ఏప్రిల్**:- గ్రహగతి కుటుంబ సమేతముగా సుదూర ప్రాంత పుణ్యక్షేత్రముల దర్శనమును సూచిస్తున్నది. సంఘములో గౌరవము సన్మానము సంభవము కావచ్చును. మీశక్తి సామర్థ్యములను మీరే నిరూపించేకో వలసి వచ్చుట కాస్త ఇబ్బంది కరవిషయమే ఐనా అది మీకు ప్రయోజన కరముగానే ఉంటుంది. తల్లిదండ్రుల ఆరోగ్య పరిస్థితి కొంత ఆందోళనను కలిగిస్తుంది. ముఖ్యమైన బంధువులతో విరోధములను రాకుండా తగిన జాగ్రత్తలను తీసుకోండి. మీరు గృహము నందు సౌఖ్యముల కొరకు ఏర్పరచుకున్న వస్తులు చెడిపోవుట లేదా దొంగిలించుట జరుగవచ్చును. జాగ్రత్తను వహించండి. నిత్యమూ శ్రీ మహాలక్ష్మీ అమ్మవారిని ఆరావళి కుంకుమతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని సిద్ధ గంధముతో అర్చించండి.

MULUGU.COM

**మే**: – మీరు తలపెట్టిన వ్యవహారములు, కార్యములు విజయవంతమౌతాయి. ల్యాండ్, వెహికల్, ఎడ్యుకేషన్ వ్యవహారముల యందునూ, లబ్దిని పొందుతారు. సుదూర ప్రాంతముల ఇన్ఫర్మేషన్ టైమ్‌కు చేరక పోవుట లేదా రాకపోవుట జరుగవచ్చును. బద్ధ విరోధులే మీ మిత్రత్వమును కోరు గ్రహస్థితి గలదు. మీ కార్యనిర్వహణ సంతృప్తినిస్తుంది. స్థిరాస్తికి సంబంధించిన విషయములు, కుటుంబ విషయములు ఈ మాసములో అధికముగా చర్చల లోనికి రావచ్చును. మీమీద శత్రు వర్గము వారి పోటీ అధికముగా బాధిస్తుంది. పరిమిత మిత భాషిత్వము వలన బయటకు తెలియనివ్వకుండా అంతరంగికముగా ఉంచిన భావముల వలన కొన్ని అపవాదులు రావచ్చును. అధికారుల నుండి మాటలు పడకుండా జాగ్రత్తను వహించండి! నిత్యమూ అష్టమూలికా తైలముతో దీపారాధనములను చేయండి శేయస్కరమగును.

**జూన్**: – మీ మిత భాషిత్వము, నిగూఢమైన మీ మనస్తత్వములు మీకు విమర్శలను తెచ్చి పెడతాయి. వాటిని సవినయముగా స్వీకరించండి. మీరు తలపెట్టిన కార్యములు విజయవంతమౌతాయి. భూమి, విద్య, వాహన సంబంధిత విషయములలో లాభము చేకూరుతుంది. దూరప్రాంతముల నుండి మీకు అందవలసిన సమాచారము... సమయమునకు మీకు చేరని పరిస్థితి లేదా ఆలస్యముగా చేరుట జరుగుతుంది. మీ ఆజన్మ శత్రువులు మీతో స్నేహమును కోరుతూ... రాయభారములను పంపుతారు. " మీరు చేసే కృషి, మీకు తృప్తినిస్తుంద" నుటలో సందేహము లేదు. మీకు అండగా ఉన్న కొంతమంది వ్యక్తులు ప్రస్తుతము మీకు అవసరమునకు అందుబాటులో లేక పోయినా.... మనో ధైర్యమును కోల్పోవద్దు. ఓర్పుతోనే వ్యవహరించండి. ఆరోగ్య విషయమునందు ఈ మాసము ఆఖరి వారములో మిక్కిలి శ్రద్ధను వహించండి.

**జూలై**: – అత్యంత సన్నిహితుడైన మిత్రునితో, బంధువుతో అభిప్రాయ బేధములు ఏర్పడవచ్చును. కుటుంబము నందు ఎవరికో ఒకరికి ఆరోగ్య సమస్యలు ఏర్పడవచ్చును. విలువైన వస్తువులను అగ్ని ప్రమాదముల నుండి కాపాడు కొనుటకు తగినట్టి ముందు జాగ్రత్తలను తీసికోండి, స్త్రీ సంబంధిత తగాదాలు సంభవించే అవకాశములు అధికముగా ఉన్నందున జాగ్రత్తను వహించండి. ఈ మాసములో వీలైనంత వరకు ప్రయాణములను వాయిదా వేయవలెను. అలంకరణ, వస్తువులకు, అధిక ధన వ్యయమును చేస్తారు. భేదాభిప్రాయములకు దూరముగా ఉండండి! కుటుంబలోని వారి కొరకు చేసే కొనుగోలులకు అంచనాలకు మించిన ధన వ్యయమును సూచిస్తున్నది. నిత్యమూ అష్టమూలికా తైలముతో దీపారాధనము చేయుట శుభ ఫలితములకు సూచన!

**ఆగస్టు**: – ఏ కార్యక్రమమును చేపట్టినా ఆలోచించి, నిర్ణయములను తీసుకొనుట మంచిది. కుటుంబ సభ్యుల విషయముల మీద మీ దృష్టిని కేంద్రీకరిస్తారు. స్తిరాస్థుల కొనుగోలు విషయములో పెద్దలను సంప్రదించుట మంచిది. కార్యాలయము నందు మీకు తెలియకుండా కొన్ని కార్యకలాపములు జరుగుతాయి. గావున జాగ్రత్త! నిత్యమూ నాగ సింధూరమును ధరించుట, ఎంతో శుభప్రదము. చర్చలకు, గోష్టులకు సహోద్యోగులతో కలిసి హాజరౌతారు. వృత్తి, వ్యాపార, కార్యాలయములలో తప్పని సరి పరిస్థితులు ఏర్పడి, అసత్యమాడ వలసి వస్తుందేమో? జాగ్రత్త అవసరము! వృత్తి వ్యాపారములలో ఆకస్మికముగా మీ ప్రాధాన్యత పెరుగుతుంది. మీ జీవిత భాగస్వామితో సంభాషించునప్పుడు కోప తాపములకు తావియ్యకండి. ప్రతిష్టకు పోకుండా చర్చలతో సమస్యను పరిష్కరించుకుంటారు.

**సెప్టెంబరు**: – మంచి స్నేహితుని సహకారము లభించుట వలననే వృత్తి యందు లాభమును పొందగలుగుతారు. సంతాన విద్యావిషయమై మీ దృష్టిని కేంద్రీకరిస్తారు. శుభకార్యములకు చేసే ప్రయత్నములు సానుకూల పడతాయి. పెట్టుబడులు, బ్యాంక్ ఖాతాలు, బ్యాంక్ డిపాజిట్స్, లాకర్స్ మొదలగు వాటిని ప్రారంభించుటకు చాలా అనుకూలమైన మాసము. కోర్టు వ్యవహారములు మీకు విస్మయము కలిగిస్తాయి. చిన్నచిన్న ఆటంకములు ఎదురైనా మీరు చేపట్టే కార్యక్రమములు విజయవంతంగా కొనసాగుతాయి. భూ,గృహ, యంత్ర, వాహన

MULUGU.COM

సంబంధితమైన విషయములకు సంబంధించినట్టి లావాదేవీలు సానుకూల పడతాయి. తప్పని సరిగా దూర ప్రాంతములలో జరిగే శుభకార్యములకు వెళ్ళ వలసి వస్తుంది. రావలసిన బిల్స్ క్లెయిమ్స్ వసూలు అవుతాయి. ప్రభుత్వము నుండి వచ్చే ఉత్తర్వుల వలన లాభములు చేకూరవచ్చును. ముఖ్య వ్యవహారములను చాల నెమ్మదిగా సానుకూల పరచుకొనుట మంచిది. సర్వ రక్షా చూర్ణంతో స్నానమాచరించి, నవగ్రహ దోషాలను నివృత్తి చేసుకోండి.

**అక్టోబరు**:- వివిధ ప్రదేశములను, వ్యక్తులను, శ్రమించి దర్శించుకుంటారు. అవరసమైన సమాచారము కొరకు ధనమును, పాత పరిచయములను ఉపయోగిస్తారు. “విదేశములకు సంబంధించిన యత్నములకు, ఇతరుల పరపతిని నమ్ముకొనుట కన్నా స్వయంకృషిని చేయుట ఉత్తమమని గ్రహిస్తారు. కొంతమంది ఉద్యోగులకు ప్రమోషన్ వస్తుంది. కారణములేవైనా ప్రాధాన్యత పెరుగుట సందేహాస్పదమే! పాత ఋణములు వస్తు రూపములో లభ్యము కావచ్చును. సహోదరీ, సహోదర వర్గముతో నిర్మొహమాటమైన చర్చలు, కుటుంబము నందు స్పర్ధలతో కూడిన వాతావరణము సముచిత స్థానములోనున్న వారి ప్రేక్షక పాత్ర ఇవి ఓర్పుకు పరీక్షగా మారతాయి. స్వయముగా ఆధునిక విజ్ఞానమును సముపార్జించుకొని, నూతన ప్రయత్నములను చేసి, కొంత అభివృద్ధిని సాధిస్తారు. లక్ష్మీ తామర వత్తులతో అష్టమూలికా తైలముతో నిత్యమూ ఇష్టదైవమునకు దీపారాధనమును చేయండి. రుద్రకవచమును పఠించుట వలన తప్పక మేలు జరుగుతుంది.

**నవంబరు**:- అంతరంగిక వర్గములో విబేధములు, వృత్తి ఉద్యోగములలో సంకట స్థితి, ఏదో ఒక వర్గమునకే.. కాపు కాయవలసిన స్థితి నుండి తప్పుకుంటారు. “ రెండు పడవల మీద ప్రయాణము శ్రేయస్సు కాద”ని తెలిసినా ఇరువర్గములతో సఖ్యతను పెంచుకుంటారు. భవిష్యత్ ప్రయోజనములకు ఇది ఉపయుక్తము కాక పోవచ్చును. ఉద్యోగములో, ప్రమోషన్, వ్యాపారములో వినూత్న మార్పులు, పెట్టుబడి ధనమును తిరిగి తెచ్చుకునే యత్నములు ఉండవచ్చును. ఋణములు బాధిస్తాయి. మీకు రావలసిన బాకీలు, వివాదమునకు కారణము కావచ్చును. ముఖ్య పత్రములను పోగొట్టు కొనుట లేదా తాత్కాలికముగా కనిపించక పోవుట వంటి సమస్యలు సాంకేతిక ఇబ్బందులు సంభవము కావచ్చును.

MULUGU.COM

**డిశంబరు**:- ఆర్థిక ప్రయోజనములు, సున్నితమైన అంశములతోటి, వివాదాస్పదమైన వ్యక్తులతోటి ముడిపడి ఉంటాయి. ఓర్పు-నేర్పులతోనే కార్యసాధన ఔతుంది. సహనమునకు పరీక్షలు ఎదురు అవుతాయి. ముఖ్యముగా గంటలు-గంటలుగా వేచియుండ వలసిన స్థితిని నివారించండి. మీ సలహాలు, నైపుణ్యము మీకు కాక ఇతరులకు ఉపయోగపడతాయి. మీకు రావలసిన ప్రతిఫలము కొద్దికొద్దిగా చేతికి అందుతుంది. న్యాయ బద్ధముగా రావలసిన ధనము వాయిదాల పద్ధతిలో డొనేషన్స్‌ను స్వీకరించినట్లుగా తీసికోవలసి రావచ్చును. వ్యాపార లావాదేవీలలో భాగస్వాములు పరోక్షముగా స్వంత లాభమును చూసుకొని, సమూహిక, సంస్థాగత ప్రయోజనములను నిర్లక్ష్యము చేయవచ్చును. మీ కుటుంబ వ్యవహారములు ప్రోత్సాహకరముగా ఉండి, శ్రమను ఓర్చుకునేలా చేస్తాయి. నిత్యమూ.. అష్టమూలికా తైలముతో దీపారాధనములను చేయుట వలన చాలా మేలు జరుగుతుంది.